# RAF SECTOR
## NEWS CLIP
28/10/18

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Dainik Navjyoti (Dausa,Raj.)**

# रेपिड एक्शन फोर्स का फ्लेग मार्च



न्यूज सर्विस/नवज्योति,बांदीकुई

विधानसभा चुनावों में भयमुक्त मतदान के लिए शुक्रवार को कोल्वा पुलिस एवं रेपिड़ एक्शन फोर्स के जवानों ने सयुक्त रूप से गुढाकटला कस्बे में फ्लैग मार्च किया। फ्लैग मार्च के दौरान सहायक कमाण्डेट सुनील खीची,विजय सिंह मीना,पुलिस उपअधिक्षक नवाब खां,कोल्वा थानाधिकारी शिवराम गुर्जर ने जवानो के साथ रेहड़िया,चादेरा, जगसोली,टाट्याभावंरा,बगड़ेडा,भांवत । भांवती सहित दर्जनभर गावों में फ्लैग मार्च किया गया। कोल्वा थानाधिकारी ने बताया कि विधानसभा चुनावों के दौरान मतदाताओं में विश्वास जगाने शान्तिपूर्ण मतदान करवाने एवं शत प्रतिशत मतदान करने के लिए विधानसभा के हर पंचायत, बूथ एवं गावों में फ्लेग मार्च निकाला जाएगा।

## Punjab Kesari (Dausa,Raj.)

# अर्द्धसैनिक बलों ने 250 गांवों में किया फ्लैग मार्च

**सक्रियता**

- शांतिपूर्ण चुनाव करना ही मकसद, कलेक्टर एसपी दिख रहे साथ

**संतोष तिवाड़ी**
**पंजाब केसरी/दौसा**

चुनावों की दृष्टि से दौसा अतिसंवेदनशील है, अतिसंवेदनशीलता का सबसे बड़ा उदाहरण है कि देश में अब दो जगह ट्राई पोल की घटनाएं हुई है, दोनों घटनाएं ही दौसा जिले में हुई है। यहां पर 1996 में जौण और 2009 में गोठड़ा मतदान केन्द्र पर ट्राईपोल की घटनाएं हुई थी। ऐसे में शांतिपूर्ण चुनाव करवाना पुलिस के लिए चुनौती बना हुआ है। हालांकि पुलिस भी इस चुनौती को स्वीकारते हुए सक्रिय नजर आ रही है। दौसा जिले में अर्द्धसैनिक बलों की दो कम्पनियां लगातार ग्रामीण इलाकों में फ्लैग मार्च कर रही है। साथ में कलेक्टर नरेश शर्मा और पुलिस अधीक्षक चुनाराम जाट भी फ्लैग मार्च करते हुए नजर आते है। शुक्रवार को अर्द्धसैनिक बल के जवानों ने कोलवा थाना इलाके के कुण्डल इलाके के गांवों में पैदल मार्च किया।



दौसा के कुण्डल गांव में फ्लैग मार्च करते जवान। (छाया : पंजाब केसरी)

इस दौरान बांदीकुई सीओ नवाब खां, आरएएफ के सहायक कमांडेंट सुनील खींची, विजय सिंह मीना, कोलवा एसएचओ शिवराम गुर्जर की साथ रहे। दौसा जिले में अब तक पुलिस ने आरएएफ के जवानों के साथ करीब 250 से अधिक गांवों में फ्लैग मार्च किया है। महुवा इलाके के सांथा, बड़ागांव खेड़ला, पावटा, गाजीपुर, हुड़ला, गनीपुर सहित अतिसंवेदनशील गांवों में दो-दो बार फ्लैग मार्च हो चुका है।

**पुलिस ने चार दिन में पकड़े 150 वारंटी :** पुलिस की सक्रियता का अंदाजा इस बात से लगाया जा सकता है कि पिछले चार दिन में अर्द्धसैनिक बलों के सहयोग से 150 अधिक वारंटियों को पकड़ने में भी सफलता प्राप्त की है। पिछले कुछ दिनों में पुलिस ने बड़ी कार्रवाई भी की है, जिससे पुलिस अपराधियों में भय और आमजन में विश्वास पैदा करने का प्रयास किया जा रहा है। पुलिस ने महवा और लालसोट में अवैध शराब के ट्रक, कोलवा इलाके में विस्फोटक, महुवा इलाके में राजनीतिक झंडे वाली गाड़ी से दो लाख रुपए, मंडावरी और लालसोट इलाके में अवैध शराब की दुकान और एसओजी ने एक आरोपी से एक दर्जन हथियार बरामद किए है।

## Namaste Telangana (TS)

# జిల్లా ప్రజలకు పటిష్ట భద్రత

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :** జిల్లా ప్రజలకు పటిష్ట భద్రతను కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ కె. నర్సింహా రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో టీఎస్ఎఫ్, ఆర్పీఎఫ్ కేంద్ర బలగాలతో టూ టౌన్ పరిధిలో కవాతును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాకు కేంద్ర బలగాలను రప్పించినట్లు తెలిపారు. జైజవాన్ నగర్, భాగ్యనగర్, తాటిగూడ, ఇందిరా నగర్, మార్కెట్ యార్డు మీదుగా ఖుర్షీద్‌నగర్ వరకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎస్పీ విష్ణు వారియర్ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని పోలీస్ అధికారులు సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే ముందుగా పరిష్కరించి ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు.

కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ కమాండెంట్ ఎన్వీ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్ సింగ్, మురళీధర్ దాస్, ఆర్ రామ్‌బాయి, టూ టౌన్ సీఐ కె. నాగరాజు, రూరల్ సీఐ ఎ.ప్రదీప్ కుమార్, ట్రాఫిక్ సీఐలు జవ్వాజి సురేశ్, టి. స్వామి, ఎస్సైలు వెంకన్న, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

Punjab Kesari (Jaipur,Raj.)

# मानसरोवर में रैपिड एक्शन फोर्स व पुलिस का फ्लैग मार्च

पंजाब केसरी/जयपुर

रैपिड एक्शन फोर्स सहित पुलिस के जवानों ने शुक्रवार को मानसरोवर इलाके के मुख्य मार्गों सहित अन्य क्षेत्रों में फ्लैग मार्च किया। इस फ्लैग मार्च में बड़ी संख्या में पुलिस और रैपिड एक्शन फोर्स के जवानों सहित पुलिस के आलाधिकारी मौजूद रहे। जानकारी के मुताबिक,आगामी विधान सभा चुनावों को देखते हुए यह फ्लैग मार्च की गई है। जिससे पुलिस व रैपिड एक्शन फोर्स जवान इलाके के हर हिस्से को जान सके और उस दौरान कानून व्यवस्था बिगड़ने जैसी कोई बात सामने आए तो घटना स्थल की जानकारी के आधार पर स्थिति पर नियंत्रण पाया जा सके।



मानसरोवर में फ्लैग मार्च करते हुए रैपिड एक्शन फोर्स व पुलिस के जवान।

Andhra Jyothi (TS)

# ప్రజలకు భద్రత కల్పించేందుకు బలగాల తోడ్పాటు

- డీఎస్పీ నర్సింహారెడ్డి
- జిల్లా కేంద్రంలో కవాతు నిర్వహించిన కేంద్ర సాయుధ బలగాలు



జిల్లా కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

**ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు27:** జిల్లా ప్రజలకు మరింత భద్రత కల్పించడానికి కేంద్ర బలగాల తోడ్పాటు ఉంటుందని ఆదిలాబాద్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర బలగాలు శనివారం టూ టౌన్ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. రెండో పోలీసుస్టేషన్ పరిధిలోని మహాలక్ష్మివాడలో ర్యాలీని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సాయుద బలగాలు జై జవాన్‌నగర్, భాగ్యనగర్, తాటిగూడ, ఇందిరానగర్, మార్కెట్‌యార్డ్ గుండా ఖుర్షీద్ నగర్ వెళ్లి స్థానిక పోలీసు శిక్షణ కేంద్రం వద్ద ముగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి జిల్లాలో ప్రశాంత వాతావరణం కల్పించడానికి కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్ని పోలీసు స్టేషన్ పరిధిల్లో కేంద్ర బలగాల ర్యాలీ నిర్వహించి జిల్లా ప్రజలకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామాల్లో పోలీసు అధికారులు సందర్శించి ఏదైనా సమస్యలున్నా ముందస్తుగా పరిష్కరించి ప్రశాంత వాతావరణం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ కమాండెంట్ ఎన్‌వీరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్‌సింగ్, మురళిధర్‌దాస్, మహిళ ఇన్‌స్పెక్టర్ ఆర్.రామ్ బాయి, రెండవ పట్టణ సీఐ కె.నాగరాజు, గ్రామీణ సీఐ ఎ.ప్రదీప్‌కుమార్, ట్రాఫిక్ సీఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Enadu (TS)



మహాలక్ష్మీవాడలో కవాతు సాయుధ బలగాల కవాతు

# సాయుధ బలగాల కవాతు

**ఎదులాపురం, న్యూస్‌టుడే:** ప్రజల్లో భరోసా కల్పించి, రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడానికి సాయుధ బలగాలను జిల్లాకు రప్పించినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ కే.నర్సింహారెడ్డి తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు శుక్రవారం జిల్లాకు చేరుకోగా పట్టణంలోని రెండో పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మీవాడ నుంచి కవాతును ఆయన శనివారం ప్రారంభించారు. జైజవాన్‌నగర్, భాగ్యనగర్, తాటిగూడ, ఇందిరనగర్, మార్కెట్‌యార్డు, ఖుర్షిద్‌నగర్ కాలనీల మీదుగా స్థానిక పోలీసు శిక్షణా కేంద్రం వరకూ కొనసాగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ బలగాల ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసులు ప్రతి గ్రామాన్నీ సందర్శించి, ఎన్నికలు నిర్వహించేందుకు ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఏఎఫ్ కమాండెంట్ ఎస్వీ రెడ్డి, ఆర్‌ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్‌కుమార్‌సింగ్, మురళీధర్‌దాస్, మహిళా ఇన్‌స్పెక్టర్ ఆర్.రాంబాయి, రెండవ పట్టణ సీఐ కే.నాగరాజు, ఎస్సైలు పాల్గొన్నారు.

Sakshi (TS)

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

- డీఎస్పీ నర్సింహారెడ్డి
- పట్టణంలో కేంద్ర సాయుధ బలగాల ర్యాలీ



సాయుధ బలగాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగడంతోపాటు జిల్లా ప్రజలకు మరింత భద్రత కల్పించడానికి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని డీఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు. శనివారం కేంద్ర సాయుధ బలగాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రెండవ పట్టణ పరిధిలోని మహాలక్ష్మీ వాడలో ర్యాలీని డీఎస్పీ ప్రారంభించగా, జైజవాన్, భాగ్యనగర్, తాటిగూడ, ఇందిరానగర్, మార్కెట్ యార్డు గుండా ఖుర్షీద్‌నగర్ మీదుగా సాగి స్థానిక పోలీసు శిక్షణ కేంద్రం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి జిల్లాలో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు కేంద్ర బలగాలు చేరుకున్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ ఆదేశాల మేరకు డివిజనల్‌లోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో కేంద్ర బలగాల ర్యాలీ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఎన్‌వీ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సంతోష్‌కుమార్‌సింగ్, మురళీధర్‌దాస్, మహిళా ఇన్‌స్పెక్టర్ ఆర్.రాంబాయి, రెండవ పట్టణ సీఐ కె.నాగరాజు, గ్రామీణ సీఐ ఎ.ప్రదీప్‌కుమార్, ట్రాఫిక్ సీఐ జవ్వాజి సురేష్, టి.స్వామి, ఎస్సైలు ఎస్.వెంకన్న, చిన్నయ్య పాల్గొన్నారు.

# Photos of Deployment/Fam-ex of RAF










**सी0आर0पी0एफ0 सदा अजय, भारत माता की जय।**